## క్లుప్తంగా

### గ్రామాల వారీగా రైతుబంధు డబ్బులు

**దామరగిద్ద:** ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమచేసిన రైతుబంధు డబ్బులను బ్యాంకు పరిధిలోని రైతులకు గ్రామాల వారీగా ప్రకటించిన తేదీల్లో అందజేస్తున్నట్లు బ్యాంక్ మేనేజర్ జైపాల్ తెలిపారు. శుక్రవారం యల్సాన్‌పల్లి, 10వ తేదీన చాకలోన్‌పల్లి, 11న కందెన్‌పల్లి, 12న సజనాపూర్, 13, 14 తేదీల్లో దామరగిద్ద, 15 న దామరగిద్దతండా, 17న బాపన్‌పల్లి, 18న క్యాతన్‌పల్లి, 19న ఉడ్మల్‌గిద్ద, 20న మద్దెల్‌బీడ్ గ్రామ రైతులు రైతుబంధు డబ్బులను అందజేస్తున్నట్లు తెలిపారు.

### ముదిరాజ్ జర్నలిస్టు సంఘం ఎన్నిక

**మాగనూర్(మక్తల్):** మక్తల్ నియోజకవర్గ ముదిరాజ్ జర్నలిస్టు సంఘాన్ని గురువారం స్థానిక ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వల్లంపల్లి శివశంకర్, గౌరవ అధ్యక్షులుగా అంజన్‌ప్రసాద్, సలహాదారులుగా దేవసుగుర్ సురేందర్, వాకిటి అంజయ్య ఆచారి, ప్రధాన కార్యదర్శిగా వర్కూర్ రాజు, ఉపాధ్యక్షులుగా తిరుపతి, ఆంజనేయులు, ఎస్.అశోక్‌కుమార్, కార్యదర్శులు కడేచూర్ క్షీరానంద్, గాసం నర్సింహ, కార్యవర్గ సభ్యులు కార్తిక్, రమేష్, శివ, కృష్ణ,జిందప్ప, ప్రదీప్, లింగప్ప, రాంకోటి, అశోక్, సందీప్ ఎన్నికయ్యారు. కార్యవర్గాన్ని సీనియర్ పాత్రికేయులు సన్మానించి, అభినందించారు. వెంకట్రాములు, నరేందర్, జి.రాము, వాకిటి అశోక్, పృథ్వీరాజ్, నవీన్‌కుమార్, రాము, శంకర్, శివ, కృష్ణ, మహేష్ పాల్గొన్నారు.

### ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక

**ఊట్కూర్:** మండలంలోని మల్లెపల్లిలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కన్వీనర్ కల్యాణ్ ఆధ్వర్యంలో గురువారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాము, ఉపాధ్యక్షుడు బాలస్వామి, ప్రధాన కార్యదర్శిగా తాయప్ప, కార్యదర్శి మల్లేష్, కోశాధికారిగా కృష్ణయ్య, అధికార ప్రతినిధి మల్లేష్, ప్రచార కార్యదర్శిగా యం.రాజు, సభ్యులుగా వెంకటేశ్, కురుమూర్తి, బాలప్ప తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నియామక ప్రతాన్ని అందించారు.

### శ్యాంప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి



**ఊట్కూర్:** మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో గురువారం ఆ పార్టీ నాయకులు డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ముఖర్జీ దేశానికి చేసిన సేవలను పలువురు నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, ఎంపీటీసీ హన్మంతు, దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్‌గోపాల్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు భరత్, నాయకులు వెంకట్‌రాములు, రఘువీర్, శ్రీకాంత్, సందీప్, రమేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**మక్తల్:** చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎంఈఓ వెంకటయ్య అన్నారు. గురువారం క్రీడా పాఠశాలల ప్రవేశాల కోసం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయిలో విద్యార్థుల ఎంపికకు ఆయన హాజరయ్యారు. కార్యక్రమంలో విశ్రాంత పీఈటీ గోపాలం, పీఈటీలు రూప, అమ్రేష్, రమేష్, దామోదర్, ఉపాధ్యాయులు హనుమప్ప, దీప, పుష్పలత, వెంకట్‌రాములు తదితరులు ఉన్నారు.

### కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు

**నారాయణపేట రూరల్:** మండలంలోని కోటకొండను మండలంగా ప్రకటించాలని చేస్తున్న దీక్షలు 58వ రోజు కొనసాగాయి. గురువారం వృద్ధులు దీక్షలో కూర్చోగా సాధన సమితి సభ్యులు దండలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. పరిపాలన సౌలభ్యం కోసం జిల్లాలు, మండలాలు చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించిన వెంటనే కోటకొండ గ్రామస్తులు అన్ని అర్హతలు ఉన్న తమ గ్రామాన్ని మండలం చేయాలని ప్రతిపాదనలు పంపినా ప్రభుత్వం తిరస్కరించిందని విమర్శించారు. కార్యక్రమంలో రాము, కెంచెశ్రీనివాస్, దస్తప్ప, యాదగిరి, కాశీనాథ్, రాములు, చెన్నప్ప, సలీం పాల్గొన్నారు.

### సమాజసేవే లక్ష్యం

**మక్తల్:** సమాజసేవయే లక్ష్యంగా పనిచేస్తానని పారిశ్రామిక వ్యాపారవేత్త బాలకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని సంగంబండలో గురువారం తాగునీటి బోరును రూ.50వేల సొంత నిధులతో డ్రిల్లింగ్ చేయించారు. నీళ్లు పుష్కలంగా పడటంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన స్పందించి తాగునీటి బోరును వేయించి సమస్య పరిష్కరించారు. అదే విధంగా గతంలో పెళ్లిళ్లకు తనవంతు సహాయ సహకారాలను పేదలకు అందించానని వివరించారు.

# దేశ ఐక్యతకు మహనీయుల కృషి



నారాయణపేటలో ముఖర్జీ, జగ్జీవన్‌రాం చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

**నారాయణపేట రూరల్:** జన సంఘ్ నేత శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి, జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా పట్టణ కేంద్రంలో బీజేపీ నాయకులు జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రతంగపాండురెడ్డి మాట్లాడుతూ.. ముఖర్జీ ఆశయాలను నేరవేర్చడానికి ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌వర్ధన్, నర్సింహులు, రఘువీర్, వెంకట్రాములు, విజయ్, కృష్ణ, రమేష్, ప్రకాష్, మల్లప్ప, జగదీష్ పాల్గొన్నారు.

**మాగనూర్ (మక్తల్):** భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రాం ఆశయ సాధనను కొనసాగిందామని మక్తల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహాగౌడ్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక నారాయణపేట చౌరస్తాలో జగ్జీవన్‌రావు చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బిల్డర్ తాయప్ప, వార్డు మాజీ సభ్యుడు కారంపోడి శ్రీనివాసులు, శంకర్ బండారి, ఆనంద్, చెన్నయ్యగౌడ్, శంకర్‌కుమార్‌గౌడ్, మల్లెపల్లి నర్సిములు, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**బాబు జగ్జీవన్‌రావ చౌరస్తాలో..**

మక్తల్ పట్టణంలోని జగ్జీవన్‌రాం చౌరస్తాలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్‌రాం దేశంలో రిజర్వేషన్లు, కార్మిక చట్టాల పరిరక్షణకు కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, జగ్జీన్‌రాం సంఘం అధ్యక్షుడు జుట్ల శంకర్, పోస్ట్ నరసింహులు, హనుంతు, జుట్ల శ్రీనివాసులు పాల్గొన్నారు.

**ధన్వాడ:** మండల కేంద్రంలో సంతబజార్‌లో ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్కోటి బాల్‌రాజు, ఆనంద్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, వేణు, రహిమన్‌ఖాన్, శివశంకర్, తిప్పన్న, రవితేజ తదితరులు ఉన్నారు.

**ఊట్కూర్:** మండల కేంద్రంలోని చెక్‌పోస్టు వద్ద అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో గురువారం మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొండన్‌గోపాల్, శంకర్, కొక్కు మల్లేశ్, తిమ్మప్ప, అజయ్, కొక్కు నర్సింహ, దుంప రాజు తదితరులు పాల్గొన్నారు.



ధన్వాడలో..



ఊట్కూర్‌లో..



మక్తల్‌లో..

# సీడీపీఓపై చర్యలు తీసుకోవాలి



కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ టీచర్లు

**మద్దూరు:** ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ రోజాపై చర్యలు తీసుకోవాలంటూ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ టీచర్లు చేపట్టిన రిలే దీక్ష గురువారానికి మూడో రోజుకు చేరింది. అంగన్‌వాడీలు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. మద్దూరు ప్రాజెక్టు పరిధిలోని మద్దూరు, కోస్గి, దామరగిద్ద మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు రిలే దీక్షలో పాల్గొన్నారు. వీరికి తెలంగాణ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ సీఐటీయూ నాయకులు మద్దతు తెలిపారు. తనిఖీల పేరిట అంగన్‌వాడీ టీచర్లకు, అయాలకు మెమోలు జారీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తొలగించిన అంగన్‌వాడీ టీచర్లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి, ఉపాధ్యక్షుడు జోషి, అంగన్‌వాడీల జిల్లా అధ్యక్షురాలు శశికళ, అంగన్‌వాడీలు పుష్ప, రాధ, రాజ్యలక్ష్మి, వసంతబాయి, చంద్రకళ, నాగజ్యోతి, శ్రీదేవి, భాగ్యమ్మ, అనురాధ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడి డిప్యూటేషన్ రద్దు చేయాలి



పాఠశాల ఎదుట ధర్నా నిర్వహిస్తున్న గ్రామస్తులు

**మాగనూర్:** మండల పరిధిలోని పర్మన్‌దొడ్డి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడిని అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే మరో పాఠశాలకు డిప్యూటేషన్‌పై పంపించడం సరికాదని గ్రామస్తులు అన్నారు. గురువారం ఉదయం వారు పాఠశాలకు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో మొత్తం 47 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ఇద్దరు ఉపాధ్యాయులకు ఒక్కరినే నియమించడం ఏంటని ప్రశ్నించారు. అధికారులు స్పందికపోతే మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటమ్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధు డబ్బులు అందివ్వాలి



రైతులతో మాట్లాడుతున్న బ్యాంక్ ఫీల్డ్‌ఆఫీసర్

**దామరగిద్ద:** దామరగిద్ద ఎస్‌బీఐలో హోల్డులో ఉంచిన ఖాతాలను విడుదల చేయాలని బాపన్‌పల్లి రైతు లక్ష్మీనారాయణ కోరారు. గురువారం రైతులతో కలిసి బ్యాంకు ఫీల్డ్ అధికారి సురేష్‌తో మాట్లాడారు. ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి బ్యాంకుకు వచ్చి రైతుబంధు డబ్బులు చెల్లించాలని, ఖాతాలను హోల్డులో పెట్టడం సరికాదని చెప్పినా.. అధికారులు రెన్యువల్ పేరుతో తిరకాసు పెడుతున్నారని వాపోయారు. వెంటనే అన్నదాతలకు రైతుబంధు డబ్బులు అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఫీల్డ్ ఆఫీసర్ రైతులతో మాట్లాడుతు రేపటి నుంచి రైతుబంధు డబ్బులు అందజేస్తున్నట్లు హామీ ఇచ్చారు.

### పంచాయతీ కార్యాలయ భవనం కూల్చివేత

**ఊట్కూర్:** మండలంలోని తిప్రాస్‌పల్లిలో శిథిలావస్థకు చేరిన పంచాయతీ కార్యాలయ భవనాన్ని సర్పంచ్ సుమంగళి ఆధ్వర్యంలో కూల్చివేశారు. నూతన భవనం నిర్మాణానికి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి రూ. 20 లక్షలు మంజూరు చేశారని త్వరలో పనులను ప్రారంభిస్తామని ఆమె పేర్కొన్నారు. భవనం కూల్చివేత పనులు ఎంపీడీఓ కాళప్ప పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రవి, నాయుకులు నారాయణ, సురేశ్ పాల్గొన్నారు.

### ప్లాట్ల పంపిణీలో అక్రమాలు

**కృష్ణా:** మండల కేంద్రంలోని 344 సర్వేనెంబర్‌లో ప్లాట్ల పంపిణీలో భాగంగా లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేశారని ఆరోపిస్తూ గురువారం కృష్ణా గ్రామానికి చెందిన ప్రజలు తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ స్థానిక నాయకుడు ప్లాట్ల విషయంలో అక్రమాలకు పాల్పడ్డారని తక్షణమే విచారణ చేయాలని కోరారు. ఈ విషయంపై తహసీల్దార్ వైపీ రమేష్ వివరణ కోరగా విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా ప్లాట్లను శుక్రవారం పంపిణీ చేయాల్సి ఉండడంతో వాయిదా వేసినట్లు స్థానిక ప్రజాప్రతినిధులు తెలిపారు.

### ఓర్వలేకనే ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు

**ఊట్కూర్:** మక్తల్ నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీజేపీ నాయకులు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని జెడ్పీటీసీ అశోక్‌కుమార్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం మండల పరిషత్ భవనంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. సమావేశంలో ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి, సింగల్‌విండో అధ్యక్షుడు బాల్‌రెడ్డి, సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహాగౌడ్, మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్, మహిపాల్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి



మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

**నారాయణపేట రూరల్:** పేద, మధ్య తరగతి విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించేలా చర్యలు చేపట్టాలని పీడీఎస్‌యూ జిల్లా సహ కార్యదర్శి వెంకటేష్ అన్నారు. గురువారం మండలంలోని కొల్లంపల్లి పీఎస్, జెడ్పీ పాఠశాలను పీడీఎస్‌యూ నాయకులు సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అక్కడ నాణ్యత లేని భోజనం వడ్డిస్తుండటంతో అసహనం వ్యక్తం చేశారు. వారానికి మూడు గుడ్లను అందించడం లేదని, వర్షాకాలం భోజనం చేయడానికి ఇబ్బందులు తప్పడం లేదని విద్యార్థులు తమ దృష్టికి తెచ్చారన్నారు. విద్యాశాఖ అధికారులు, మధ్యాహ్న భోజనం ఇన్‌చార్జీ ఒక్కసారి సైతం పాఠశాలల్లో భోజనాన్ని పరిశీలించే తీరికలేక బీజీగా ఉన్నారని ఎద్దేవా చేశారు. వెంటనే నాణ్యత కలిగిన విటమిన్లు కలిగిన భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు గణేష్, నరేష్, మల్లిక, గణిత, సుజాత పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్, ఎమెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



సీఎం, ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**ధన్వాడ:** నారాయణపేట జిల్లాకు అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల, మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్న గురువారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జిల్లాలో విద్యా వ్యవస్థను ప్రతిష్టం చేయడానికి కృషి చేస్తున్నారన్నారు. నూతన అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలో 20 నుంచి 40 సీట్లకు పెంచడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పటేల్ నర్సిములు, జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండారెడ్డి, సత్యనారాయణ, మల్లేషగౌడ్, హన్యానాయక్, గోపాల్, వీరేష్, బాల్‌రాజు, వెంకటేష్, నర్సిములు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో మెరుగైన విద్య



విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందిస్తున్న అధ్యాపకులు

**నారాయణపేట రూరల్:** ప్రభుత్వ కళాశాలల్లో మెరుగైన విద్య లభిస్తుందని ప్రిన్సిపాల్ ప్రతాప్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని జీజేసీ కళాశాలలో విద్యార్థులకు ఉచితంగా ప్రభుత్వం అందిస్తున్న పాఠ్యపుస్తకాలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి ఫీజు లేకుండా ప్రభుత్వ కాలేజీల్లో మెరుగైన విద్యాబోధన అందుతుందని, ప్రైవేట్ దోపిడి నుంచి తప్పించుకోవాలన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లి తల్లిదండ్రులను వదిలి ఉండటం కష్టమని, స్థానికంగా ఉంటూ చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో రశీద్, వెంకట్రాములు, రజాక్‌సిద్ధికి, కృష్ణ, శోభారాణి, అరుణ, నర్సింహారెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రవణ్ పాల్గొన్నారు.

# బంగారు తెలంగాణ పేరుతో దోపిడీ



ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు

**కోస్గి:** నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో ఎందరో ఆత్మబలిదానాలతో ఏర్పడిన ప్రత్యేక రాష్ట్రంలో బంగారు తెలంగాణ పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం దోపిడీకి పాల్పడుతోందని పార్టీ పట్టణ అధ్యక్షుడు తుడుం శ్రీనివాస్ ఆరోపించారు. గురువారం హాథ్ సే హాథ్ జోడో పాదయాత్రలో భాగంగా మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో పర్యటించి ఇంటింటి ప్రచారం చేశారు. పలు కాలనీల్లో ర్యాలీగా తిరుగుతూ కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి పాలనను వివరించారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మున్సిపల్ అధ్యక్షుడు బెజ్జు రాములు, టీపీసీసీ మెంబర్ వార్ల విజయ్ కుమార్, మండల అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌రెడ్డి, కౌన్సిలర్లు గోవర్ధన్ రెడ్డి, భాను నాయక్, ఇద్రీస్, నాయకులు నాగులపల్లి శ్రీనివాస్, నరేందర్, దేవేందర్, సురేష్, వెంకట్రాములు, సలీం, ఆసీఫ్, ఫెరోజ్, ఇజాజ్, వెంకట్, గిరిప్రసాద్‌రెడ్డి, నర్సింహా, వెంకటయ్య, విద్యాసాగర్, ప్రతాప్, ప్రభోత్తంతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# గుడెబల్లూరులో రైతుల అడ్‌హక్ కమిటీ

**కృష్ణా:** మండలంలోని గుడెబల్లూర్ గ్రామ పంచాయతీలోని టైరోడ్డులో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉమ్మడి మాగనూర్, కృష్ణా మండలాల రైతుల ఆధ్వర్యంలో గురువారం అడహక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా నాగేశ్వర్‌రావు, అధ్యక్షుడిగా గుడెబల్లూర్ ఎంపీటీసీ వెంకటేష్, ఉపాధ్యక్షుడిగా మాగనూర్ బాల్‌దాస్ వేణు, ముడుమాల్ రాఘవేంద్రగౌడ్, ప్రధాన కార్యదర్శిగా సుందరేష్ బస్వరాజ్, కార్యదర్శిగా హిందుపూర్ రవి, సహాయ కార్యదర్శిగా మురహర్‌దొడ్డి రాకేశ్‌లను ఎన్నుకున్నారు. అంతకుముందు రాష్ట్ర రైతు సంఘం నాయకులు కార్యాలయాన్ని ప్రారంభించారు. సమావేశంలో వడ్వాట్ రవిందర్, కొంకాల్ వెంకటేష్, మెకానిక్ ఆంజనేయులు, రఘు, బుజ్జీ, తిమ్మప్ప, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### నోట్ పుస్తకాల పంపిణీ

**మాగనూర్(మక్తల్):** మండలంలోని సంగంబండ పాఠశాలలో సంగంబండ మాజీ సర్పంచ్ బాల్‌రెడ్డి కుమారుడు చంద్రప్రకాశ్‌రెడ్డి పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలను అందజేశారు. వీటితో పాటుగా రైటింగ్ నోట్స్, పెన్నులు, పెన్సిలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజు, ఉప సర్పంచ్ కేశవరెడ్డి, సత్యరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

# జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ధన్వాడలో ధర్నా చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు



మద్దూరులో ఎంపీడీఓ కార్యాలయం వద్ద..



కృష్ణా మండలం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట

**నారాయణపేట రూరల్:** జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించి వెంటనే పర్మినెంట్ చేయాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా నాయకులు కాశీనాథ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదురుగా గురువారం చేపట్టిన జీపీ కార్మికుల ధర్నాకు ఆయన మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఆంజనేయులు, ప్రశాంత్, నర్సింహులు, బాల్‌రెడ్డి, రాజు, కృష్ణ, సత్యప్ప, హన్మంతు, కనకప్ప, భారతమ్మ, మంగమ్మ, కిరణ్, ఆశప్ప, రాములు, చంద్రప్ప, లక్ష్మి పాల్గొన్నారు.

**మరికల్:** గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించే వరకు పోరాటం ఆగదని ప్రజాపంథా నాయకులు రామాంజనేయులు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గురువారం నిరవధిక సమ్మె చేపట్టారు. కార్యక్రమంలో బాలప్ప, బుచ్చన్న, వెంకటయ్య, సరోజ, రాజు పాల్గొన్నారు.

**ధన్వాడ:** పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు రాము, ఏఐటీయూసీ జిల్లా నాయకుడు కృష్ణయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బస్‌స్టాండ్ వద్ద పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కార్మికులు సమ్మె నిర్వహించారు. కార్యక్రమంలో ఉదయభాను, బాలకృష్ణ, ఇమ్రాన్, రమేష్, లక్ష్మణ్, బాలరాజు, ఉసేన్, నిరంజన్, బాలనర్సిములు, రాజు తదితరులు ఉన్నారు.

**మద్దూరు:** మండలంలోని గ్రామ పంచాయతీ సిబ్బంది ఎంపీడీఓ కార్యాలయం ఎదుట తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్వర్యంలో గురువారం సమ్మె నిర్వహించారు. సమ్మెకు ఐఎఫ్‌టీయూ, సీఐటీయూ, ఏఐటీయూసీ, టీజీకేబీయూ తదితర సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎదిరింటి నర్సిములు, రాములు, వెంకటయ్య, బస్వరాజ్, నర్సిములు, చెన్నయ్య, అంజనేయులు, మొగులయ్య తదితరుల పాల్గొన్నారు.

**కృష్ణా:** మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఏజీ బుట్టో మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనం రూ.19,500 చెల్లించాలన్నారు. తాయప్ప, నరేష్, హుసెనప్ప, ఏశప్ప, రమేష్, వెంకటేష్, శ్రీను, మల్లికార్జున్, శరణప్ప, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

**ఊట్కూర్:** మండల కేంద్రంలోని మండల పరిషత్ భవన ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుశాంత్ మాట్లాడుతూ మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి సలీం, కార్మికులు పోలప్ప, జీ. సత్యనారాయణ, తిరుపతి, ఖాజీం, ఆంజప్ప, రాజు తదితరులు పాల్గొన్నారు.

**మాగనూర్:** మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు ధర్నా చేపట్టారు. సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎంపీడీఓ జైపాల్‌రెడ్డికి వినతి పత్రంతో పాటు సమ్మె నోటీస్ అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు వెంకటప్ప, భీంరాజ్, సురేష్, మొగ్గులప్ప, రఘు, రాజేంద్ర, నారాయణ, మారెప్ప తదితరులు పాల్గొన్నారు.

**మాగనూర్(మక్తల్):** మక్తల్ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె నిర్వహించారు. ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కిరణ్ మాట్లాడుతూ బీమా సౌకర్యం, పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు శ్రీనివాసులు, వెంకటేష్, నరసింహ, భగవంతు, నారాయణ, ఆంజనేయులు పాల్గొన్నారు.


**నర్వ:** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో చేపట్టిన గ్రామ పంచాయతీ వర్కర్స్ నిరవధిక సమ్మెలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎ.రామచంద్రయ్య, మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, కోశాధికారి కేశవులు, ఉపాధ్యక్షుడు శ్రీనివాసులుగౌడ్, సభ్యులు భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.




ఊట్కూర్‌లో ఎంపీడీఓ కార్యాలయం వద్ద..



మాగనూర్‌లో..



మక్తల్ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట..



నర్వలో ..

### బోనాల పండుగకు ఆలయం ముస్తాబు

**కోస్గి:** పట్టణ శివారులోని పోచమ్మ ఆలయాన్ని ముస్తాబు చేశారు. శుక్రవారం బోనాల పండుగ సందర్భంగా ఆలయానికి రంగులు వేసి అలకరించారు. కులమతాలకతీతంగా పట్టణంలోని అన్ని కాలనీల ప్రజలు సమష్టిగా అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకోవాలని నిర్వాహకులు పేర్కొన్నారు.

### రేబీస్‌తో అప్రమత్తత అవసరం

**మాగనూర్:** జంతువుల నుంచి మనుషులకు జునోటిక్ వ్యాధులు సంక్రమిస్తాయని వెటర్నరీ అసిస్టెంట్ వైద్యుడు వినయ్‌కుమార్ అన్నారు. గురువారం ప్రపంచ జునోసిస్ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పశువైద్య కేంద్రంలో పెంపుడు కుక్కలకు ఉచితంగా ఆంటీ రేబీస్ టీకాల కార్యక్రమం నిర్వహించారు. యజమానులు కుక్కలను తీసుకువచ్చి టీకాలు వేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు.

### మెడికల్ ఆఫీసర్‌కు సన్మానం

**మాగనూర్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న రంజిత్‌కుమార్ కు పీజీ విద్య అభ్యసించేందుకు అర్హత సాధించాడు. దీంతో గురువారం ఎంపీపీ శ్యామలమ్మ, ఆస్పత్రి సిబ్బంది మెడికల్ ఆఫీసర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీఓ జైపాల్‌రెడ్డి, ఇన్‌చార్జ్ తహసీల్దార్ అమీర్, జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణారెడ్డి, ఏఈఓ హరీష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.